e
ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ) , MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు


జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 01-12-2025 సంపుటి : 1 సంచిక :165 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## దూసుకొస్తున్న 'దిట్వా'..!!

**టార్గెట్ ఏపీ, తమిళనాడు...గంటకు 7కి.మీ వేగంతో కదులుతున్న దిట్వా తుపాను...**

గడిచిన 6 గంటలుగా 7 కి.మీ వేగంతో కదులుతోంది..ఒక తుఫాన్ ముప్పు తప్పిందనుకుంటే మరొకటి ముంచుకొస్తోంది

మొన్న మొంథా.. నిన్న సెన్యార్, ఇప్పుడు దిట్వా...ఇలా వరుస తుఫాన్లు వణుకు పుట్టిస్తున్నాయి...

**విశాఖపట్నం:** ఒక తుఫాన్ ముప్పు తప్పిందనుకుంటే మరొకటి ముంచుకొస్తోంది. మొన్న మొంథా.. నిన్న సెన్యార్, ఇప్పుడు దిట్వా. ఇలా వరుస తుఫాన్లు వణుకు పుట్టిస్తున్నాయి. దీని టార్గెట్ కూడా ఏపీనే. నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం తుఫాన్‌గా మారింది. ఈ తుఫాన్‌కు దిట్వాగా నామకరణం చేశారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని

దిట్వా తుపాను నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక తీరాన్ని ఆనుకొని కొనసాగుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 300 కి.మీ., చెన్నైకి 400 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటలుగా 7 కి.మీ వేగంతో కదులుతోంది. ఆదివారం తెల్లవారుజామున తీవ్రవాయుగుండంగా తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఇవాళ చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల ప్రతిస్పందన సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

2



'దిత్వా' తుపానుపై హోం మంత్రి

## అనిత సమీక్ష


**అమరావతి:** 'దిత్వా' తుపాను హెచ్చరికల నేపథ్యంలో



## తితిదే కల్తీ నెయ్యి కేసు..

## మరో 11 మందిని నిందితులుగా చేర్చిన సిట్

**తిరుమల:** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.




## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక... అడుగు..!!

అమరావతికి మరో...

## 16,666 వేల ఎకరాలు

**అమరావతి రాజధాని నిర్మాణానికి స్పీడ్ పెంచిన ఏపీ సర్కార్**

**ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనేదే లక్ష్యం**

**రెండో విడత ల్యాండ్ పుల్లింగ్‌కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం**

**రైతులు స్వచ్ఛందంగా భూములను అందించేందుకు ముందుకు వస్తున్నారు**

అమరావతి రాజధాని నిర్మాణం వేగవంతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, రెండో విడత ల్యాండ్ పుల్లింగ్‌కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. తొలి దశలో రైతుల నుంచి 34 వేల ఎకరాలు సేకరించిన ప్రభుత్వం, ఇప్పుడు మరో 16,666.5 ఎకరాలు సమీకరించనుంది. రైతులు స్వచ్ఛందంగా భూములను అందించేందుకు ముందుకు వస్తున్నారు.






## 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం..!!

- రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు..తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు
- ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం...భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోంది
- ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటాం...సిద్ధరామయ్య.. కీలక వ్యాఖ్యలు

కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో

..2వ పేజీలో



## కర్నూలు జిల్లాలో...

## ఘోర రోడ్డు ప్రమాదం..!!

సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి... రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి వైద్య సాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు ఘటనాస్థలికి వెళ్లారు. ప్రమాద స్థలిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలించారు. మృతుల వివరాలను తెలుసుకున్నారు.

- క్షతగాత్రులను ఆదోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు...
- రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు..
- తీవ్రంగా గాయపడిన వారికి వైద్య సాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు ఘటనాస్థలికి వెళ్లారు
- ప్రమాద స్థలిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా పరిశీలన

2లో

### ఐదుగురి మృతి

**కోటేకల్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఐదుగురు మృతి..మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**ఎమ్మిగనూరు:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కోటేకల్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆదోని

కర్నూలు ప్రమాదం.. క్షతగాత్రులను పరామర్శించిన

## మంత్రి టీజీ భరత్, కలెక్టర్ సిరి

**క్షతగాత్రులు గంగమ్మ, చేతన్‌లకు మెరుగైన వైద్యం అందించాలి**

**బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా**

**మృతులు కర్ణాటకలోని కోలార్ జిల్లా చిక్కహొసహాళికి చెందిన వారిగా గుర్తింపు**



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితులను మంత్రి టీజీ భరత్, కలెక్టర్ సిరి పరామర్శించారు. క్షతగాత్రులు గంగమ్మ, చేతన్‌లకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శనివారం ఉదయం ఎమ్మిగనూరు కోటేకల్ వద్ద రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృతి చెందారు. మృతులను కర్ణాటకలోని కోలార్ జిల్లా చిక్కహొసహాళికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

# దూసుకొస్తున్న 'దిట్వా'..!!

(మొదటిపేజి తరువాయి)

ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గంటకు 15 కి.మీ వేగంతో తుఫాన్ కదులుతోంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముంది. శనివారం నుంచి ఈ తుఫాను తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని.. దీంతో తమిళనాడుతోపాటు ఆంధ్రాలోని దక్షిణ తీర ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాన్ హెచ్చరికలు వినిపించడంతో సముద్ర తీర ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ తుఫాన్ తమ జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కర్నూలు జిల్లాలో... ఘోర రోడ్డు ప్రమాదం..!!

**(మొదటిపేజి తరువాయి)** ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను కర్ణాటకలోని కోలార్ జిల్లా చిక్కహోసహళి చెందిన వెంకటేశ్ (76), మీనాక్షి (32), సతీశ్



(34), బనిత్ (5), రుత్విక్ (4)గా గుర్తించారు. చిక్కహోసహళి చెందిన ఏడుగురు.. కారులో మంత్రాలయం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

## 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం..!!

**(మొదటిపేజి తరువాయి)** మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం



పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

**కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్**

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## 'దిత్వా' తుపానుపై హోం మంత్రి అనిత సమీక్ష

**(మొదటిపేజి తరువాయి)** విపత్తుల ప్రతిస్పందన సంస్థ కార్యాలయంలో హోం మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలెర్ట్ చేయాలన్నారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి.. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. సహాయక చర్యల కోసం ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపించాలని ఆదేశించారు. రేపు, ఎల్లుండి దక్షిణ కోస్తా జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్ష సూచన ఉందని అధికారులు వివరించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రజలకు తెలియజేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అలర్ట్‌గా ఉండాలని సూచించారు.

## బైక్ ట్యాక్సీ డ్రైవర్ ఖాతాలో రూ.331 కోట్లు

ఈడీ విచారణలో ఆసక్తికరమైన నిజాలు

**ఢిల్లీ:** బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణ చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పొట్టకూటి కోసం బైక్ ట్యాక్సీ నడిపే ఓ డ్రైవర్ బ్యాంకు



ఖాతాలో రూ. 331 కోట్లు డిపాజిట్ అయినట్లు గుర్తించింది. 1ఎక్స్‌బెట్ సంస్థకు చెందిన ఆన్‌లైన్ బెట్టింగ్‌తో ముడిపడిన కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఈ వివరాలను సేకరించింది. డ్రైవరు బ్యాంకు ఖాతాలో 2024 ఆగస్టు 19 నుంచి 2025 ఏప్రిల్ 16 వరకూ రూ. 331 కోట్ల మేర డిపాజిట్ అయినట్లు అధికారులు పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాలో పేర్కొన్న చిరునామాకు వెళ్లి దర్యాప్తు చేపట్టగా.. ఆ ఖాతాదారుడు ఒక ప్రసిద్ధ క్యాబ్ అగ్రిగేటర్ సంస్థ కోసం పని చేస్తున్నాడని, దిల్లీలోని ఒక మురికివాడలో రెండు గదుల ఇంట్లో నివసిస్తున్నట్లు తేలింది. మరో ఆశ్చర్య కరమైన విషయం ఏమిటంటే ఈ బైక్ డ్రైవర్ ఖాతా నుంచి రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు కోటి రూపాయలు చెల్లించడం గమనార్హం. ఆ వివాహం గుజరాత్‌కు చెందిన ఒక యువ రాజకీయ నేతకు సంబంధించినట్లు గుర్తించారు. తన బ్యాంకు ఖాతా ద్వారా జరిగిన లావాదేవీలకు సంబంధించి తనకేమీ తెలియదని బైక్ డ్రైవర్ పేర్కొన్నట్టు అధికారులు తెలిపారు. నిందితులు బైక్ డ్రైవర్ బ్యాంకు ఖాతాను మ్యూల్ అకౌంట్‌గా వాడుకున్నట్టు భావిస్తున్నారు. ఆర్థిక నేరాల ద్వారా సంపాదించిన భారీ మొత్తాలను దాచేందుకు ఉపయోగించే మరొకరి బ్యాంకు ఖాతాను మ్యూల్ అకౌంట్ అంటారు.

## శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులు..

స్పందించిన మంత్రి లోకేశ్

**అమరావతి:** దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులను స్వదేశానికి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు తీసుకున్నారు. కొలంబో, చెన్నై



అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందించాలన్నారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ ప్రాంతాలకు చెందిన 25 మంది తెలుగు పర్యాటకులు ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంకకు వెళ్లారు. తుపాను కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. తమను భారత్‌కు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. విమానాలూ రద్దయ్యాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు ప్రజల విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ స్పందించారు. త్వరితగతిన భారత్‌కు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈమేరకు తన కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు.

## ఓరీ దేవుడో.. బంగారం, వెండిపై ఆశలు ఆవిరైనట్టేనా..?

**తాజాగా పెరుగుతున్న ధరలు చూస్తుంటే బంగారంతో పాటు వెండి కూడా అందని ద్రాక్షగా మారుతుందన్న ఆందోళన పెరుగుతోంది. ఇవాళ శనివారం (నవంబర్ 29న) ఒక్కరోజే బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ.1,250 పెరిగి రూ.1,19,000కి చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై ..**



బంగారం, వెండి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తు న్నాయి. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం కొనాలనుకున్న వారికి షాకిస్తూ గోల్డ్ రేట్స్ చుక్కలనంటుతున్నాయి. వెండి వస్తువులు కొనాలనుకున్న వారి ఆశలు ఆశలుగానే మిగిలిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా పెరుగు తున్న ధరలు చూస్తుంటే బంగారంతో పాటు వెండి కూడా అందని ద్రాక్షగా మారుతుందన్న ఆందోళన పెరుగుతోంది. ఇవాళ శనివారం (నవంబర్ 29న) ఒక్కరోజే బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ.1,250 పెరిగి రూ.1,19,000కి చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,360 పెరిగి రూ.1,29,820 పలుకుతోంది. ఇక పసిడి బాటలోనే పయనించిన వెండి ధర ఆల్ టైం రికార్డుకు చేరింది. కేజీ వెండిపై ఏకంగా రూ.9,000 పెరగడంతో రూ.1,92,000 వద్ద ధర కొనసాగుతోంది. 5 రోజుల్లో కేజీ వెండిపై రూ.21 వేలు పెరిగింది. త్వరలోనే వెండి ధర రూ.2 లక్షలు దాటే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## భారత్‌కు పుతిన్.. ప్రధాని మోదీతో ఆ డీల్‌పై కీలక చర్చలు..

ప్రపంచ రాజకీయాల్లో ఆసక్తి..

**రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబర్ 4, 5న భారత్‌లో పర్యటిస్తారు. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయనున్నారు. S400 క్షిపణులు, Su-57 యుద్ధ విమానాల కొనుగోలు, చమురు డిస్కౌంట్‌లు, ఉక్రెయిన్ వివాదంపై కీలక చర్చలు జరుగుతాయి.**



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం డిసెంబర్ 4 నుండి 5 వరకు భారత్‌ను సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ఆయన 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు పుతిన్ ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించనున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ పర్యటనను ధృవీకరించింది." ఈ పర్యటన ఇరు దేశాల నాయకత్వానికి ప్రత్యేకం. విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అలాగే ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవడానికి అవకాశం కల్పిస్తుంది"అని తెలిపింది.

**రక్షణ సహకారం - S400 క్షిపణి వ్యవస్థలు...** ఈ శిఖరాగ్ర సమావేశంలో రక్షణ అంశాలు అజెండాలో ప్రముఖంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ సమయంలో %ూ%-400 వ్యవస్థ చాలా బాగా పనిచేశాయని రుజువు కావడంతో, భారత్ రష్యా నుంచి మరిన్ని %ూ%-400 వ్యవస్థలను కొనుగోలు చేయాలని చూస్తోంది. అయితే %ూ%-400 క్షిపణి వ్యవస్థల డెలివరీలో ఆలస్యం జరుగుతోంది. ఈ జాప్యానికి గల కారణాలను, మిగిలిన డెలివరీలు ఎప్పుడు పూర్తవుతాయో రష్యాను అడుగుతామని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. కనీసం రెండు స్క్వాడ్రన్ల అత్యాధునిక %ూబ%-57 యుద్ధ విమానాలను కొనుగోలు చేసే విషయం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. అలాగే %ఖఽ%, సుఖోయ్ అప్‌గ్రేడేషన్ వంటి ఇతర ప్రధాన కార్యక్రమాలలో జాప్యాలను కూడా చర్చించి, వాటిని వేగవంతం చేయడానికి కృషి చేస్తామని సింగ్ తెలిపారు.

**చమురు - ఉక్రెయిన్ వివాదం...** పుతిన్ పర్యటనలో అంతర్జాతీయ అంశాలు కూడా కీలకంకానున్నాయి. అమెరికా ఆంక్షల తర్వాత భారత్ చమురు కొనుగోళ్లను తగ్గించింది. అందుకే భారత్‌కు ముడి చమురు కొనడానికి రష్యా మరిన్ని డిస్కౌంట్‌లు ఇచ్చే అవకాశం ఉంది. ఉక్రెయిన్ వివాదం త్వరగా ముగియాలని, శాశ్వత శాంతి నెలకొనాలని ప్రధాని మోదీ పదేపదే కోరుతున్నారు. ఈ యుద్ధాన్ని ఆపే శాంతి మార్గం గురించి కూడా మోదీ, పుతిన్ చర్చిస్తారు. ఇటీవల విదేశాంగ మంత్రి జైశంకర్ ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహాతో చర్చించి, వివాదాన్ని త్వరగా ముగించడానికి, శాశ్వత శాంతిని నెలకొల్పడానికి భారత్ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. ఈ అంశంపై పుతిన్, మోదీ మధ్య చర్చల్లో కీలక స్థానం లభించే అవకాశం ఉంది. రష్యా ఎప్పుడూ భారతదేశానికి ఒక నమ్మకమైన స్నేహితుడిగా ఉంది. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పుతిన్‌కు విందు ఇవ్వనున్నారు. పుతిన్ చివరిసారిగా డిసెంబర్ 2021లో భారతదేశంలో పర్యటించారు.

## ఉద్యోగుల భద్రతలో నెంబర్ 1

మై హోమ్ ఇండస్ట్రీస్‌కు అంతర్జాతీయ అవార్డులు..

**మై హోమ్ గ్రూప్ సంస్థలకు ప్రతిష్టాత్మక బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ అంతర్జాతీయ అవార్డులు లభించాయి. ఉద్యోగుల ఆరోగ్యం, భద్రత, శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించినందుకు ఈ గుర్తింపు దక్కింది. ఉద్యోగుల పిల్లలకు విద్య, ఆరోగ్యకరమైన ఆహారం వంటి సౌకర్యాలు కల్పిస్తూ మై హోమ్ తన నిబద్ధతను చాటుకుంది.**





దేశంలోని ప్రముఖ సంస్థలలైన మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అరుదైన గౌరవాన్ని పొందాయి. ఉద్యోగుల ఆరోగ్యం, భద్రత, మంచి జీవితం, పర్యావరణ పరిరక్షణలో చాలా బాగా పనిచేసినందుకు ఈ సంస్థలకు అంతర్జాతీయ అవార్డులు దక్కాయి. అవే ప్రతిష్టాత్మక బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ గౌరవ పురస్కారాలు. నవంబర్ 28న లండన్‌లోని డ్రేపర్స్ హాల్‌లో బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్ ఈ అవార్డులను అందజేసింది. ఇవి నిరంతరం కష్టపడి మెరుగైన ఫలితాలు చూపిన వారికి మాత్రమే దక్కుతాయి. ఆరోగ్యం, భద్రత, ఉద్యోగుల శ్రేయస్సు పర్యావరణ ముప్పు నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించినందుకు గాను ఈ అంతర్జాతీయ అవార్డులను అందిస్తారు.

**ఉద్యోగుల కోసం మై హోమ్ కృషి...** ఈ సందర్భంగా మై హోమ్ ఇండస్ట్రీస్ గ్రూప్ వైస్ చైర్మన్ డిబీవీఎస్ రాజు మాట్లాడుతూ.. తమ సంస్థ ఉద్యోగుల సంక్షేమంపై తమ నిబద్ధతను తెలియజేశారు. "మా సిబ్బంది పిల్లలకు చదువు, ఆరోగ్యకరమైన భోజనం వంటి సదపాయాలు కల్పించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉండేలా చూస్తున్నాము అని ఆయన అన్నారు. ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశం.. ఎవరూ తమ పని వల్ల ఇబ్బంది పడకూడదనే నినాదాన్ని మై హోమ్ సంస్థలు నిలబెట్టాయి. ఈ గుర్తింపు ద్వారా మన దేశంలోని కంపెనీలు కూడా ఉద్యోగుల సంరక్షణలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటిస్తున్నాయని స్పష్టమైంది.

# "మీకోసం" వెబ్ సైట్ లోపి.జి.ఆర్.ఎస్ అర్జీలు

గుంటూరు, నవంబరు 30 : మీకోసం వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు.

ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను



1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని

జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# దిత్వా తుఫానుపై హోంమంత్రి అనిత సమీక్ష.

తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్లో మాట్లాడిన అనిత. సహాయక చర్యలకు బృందాలను పంపాలి.. ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి.కంట్రోల్ రూమ్లను 24/7 కొనసాగించాలి.కంట్రోల్ రూం నెంబర్లు 112, 1070, 1800 425 0101 : హోంమంత్రి వంగలపూడి అనిత



# నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలి.

**- పలనాడు జిల్లా స్టేట్ బ్యూరో ప్రసాద్**

**- రౌడీ షీటర్లు మరియు నేర చరిత్ర గల వారి కదిలికలపై నిరంతరం నిఘా..**

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు.**

పల్నాడు జిల్లా ఎస్పీ B. కృష్ణారావు IPS ఆదేశాలమేరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలవారికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ కు వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం కఠినమైన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా నరసరావుపేట సబ్ డివిజన్ ఆఫీసు నందు ఎం హనుమంతరావు ఆధ్వర్యంలో నరసరావుపేట 1వ పట్టణ, 2వ పట్టణ, నరసరావుపేట రూరల్, చిలకలూరిపేట టౌన్, వినుకొండ టౌన్, వినుకొండ రూరల్, ఈపూరు, శావల్యాపురం నుండి హాజరు అయిన రౌడీషీటర్ల కు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ద్వారా హెచ్చరించడం జరిగింది...

## నరసరావుపేటలో లాడ్జీలపై పోలీసులు కఠిన నిఘా పెట్టారు. పట్టణ సీఐ ప్రభాకర్ రావు శుక్రవారం లాడ్జి యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా గదులు తీసుకునే ప్రతి వ్యక్తి పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు.లాడ్జీలను నిబంధనల ప్రకారం నిర్వహించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు పాటించని లాడ్జీలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అమరావతి కోసం మరో 7 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్!

అమరావతిని వరల్డ్ క్లాస్ సిటీగా మార్చే క్రమంలో నిర్మించిన ఎయిర్ పోర్టు, ఇతర ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కోసం మరో ఏడు గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. వైకుంఠపురం, పెదమద్దూరు, ఎంద్రాయి, కర్లపూడి, వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ జరుగుతుంది. కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. విధివిధానాలను మంత్రుల సబ్ కమిటీ ఖరారు చేయనుంది.

గతంలోనే ల్యాండ్ పూలింగ్ కోసం గ్రామసభలు నిర్ణయించారు. కానీ



మొదటి దశ అమరావతి పనులు పూర్తిగా పట్టాలెక్కక ముందే ఇలా చేయడంతో రైతులు ఆసక్తి చూపించలేదు. ముందుగా మొదటి దశలో రైతులకు న్యాయం చేయాలన్నారు. దీంతో అప్పటికి ప్రభుత్వం వాయిదా వేసింది. ఇప్పుడు సమాంతరంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉండటంతో.. రైతులతో చంద్రబాబు సమావేశమయ్యారు. గురువారం జరిగిన సమావేశానికి ల్యాండ్ పూలింగ్ చేయాల్సిన గ్రామాల నుంచి కూడా రైతులు వచ్చారు. వారు సహకరిస్తామని హామీ ఇచ్చారు.గతంలో అధికారులు సరిగ్గా హ్యాండిల్ చేయలేదని మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను మాట్లాడిన తర్వాత రైతులు అంగీకరించారని అన్నారు. విధివిధానాలు ఖరారు చేసి.. అమరావతితో పాటు రైతులు కూడా అభివృద్ధి చెందేలా నిర్ణయాలు తీసుకోనున్నారు.

## బస్టాండ్ వద్ద ప్రయాణికుల భద్రతను పెంచడం ప్రధాన లక్ష్యం.. ఎస్సై వేణుగోపాల్ ..

పల్నాడు జిల్లా ఈపూరు బస్ స్టాప్ సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఎస్ఐ వేణుగోపాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడం, అక్రమ కార్యకలాపాలను నివారించడం



మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆధారాలు సేకరించడం వంటివి జరుగుతుందని ఈ ఏర్పాటు చేశామని అంతేకాకుండా రద్దీగా ఉండే ప్రాంతాల్లో నిఘా పెంచడం జరుగుతుందని ఎస్సై వేణుగోపాల్ తెలియజేశారు.

## ఈరోజు నరసరావుపేట డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు శావల్య పురం మండల పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీ చేశారు..



ఈ సందర్భంగా వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య, ఎస్ఐ లోకేశ్వరరావు, పోలీస్ సిబ్బంది ఘనంగా స్వాగతించారు..అనంతరం స్టేషన్ పరిసరాలు పరిశీలించి చేసిన ప్రాంతంలో మొక్కలు నాటారు ...

## సబ్ డివిజన్ ఆఫీసు నందు డీఎస్పీ ఎం హనుమంతరావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలవారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

గాయత్రి వార్తలు

రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ కు వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట 1వ పట్టణ, 2వ పట్టణ, నరసరావుపేట రూరల్, చిలకలూరిపేట టౌన్, వినుకొండ టౌన్, వినుకొండ



రూరల్, ఈపూరు, శావల్యాపురం నుండి హాజరు అయిన రౌడీషీటర్ల కు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ద్వారా హెచ్చరించడం జరిగింది.

## రెండో విడత రాజధాని విస్తరణలో భాగంగా పెదకూరపాడు

గాయత్రి వార్తలు

నియోజకవర్గం అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడి గ్రామాల్లో సుమారు 7,500 ఎకరాలు పూలింగ్ కి ప్రకటించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు.రాజధాని విస్తరణలో పెదకూరపాడు నియోజకవర్గం భాగస్వామ్యం అవడం ఆనందంగా భావిస్తున్నాను. రాజధాని పట్ల ప్రజల్లో అవగాహన పెంచుతూ, పూలింగ్



ప్రక్రియకు సహకరించిన అధికారులకు, మండల నాయకులు, గ్రామ ప్రతినిధులు అందరికీ ధన్యవాదాలు.అమరావతి అభివృద్ధి యజ్ఞంలో భాగస్వామ్యంగా నిలిచి, పూలింగ్‌ను విజయవంతం చేసిన స్థానిక నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు.అమరావతి అభివృద్ధి దిశగా సాగుతున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంలో ప్రజలు నాయకులు చూపిన ఏకాభిప్రాయం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని భావిస్తున్నాను.మీ.భాష్యం ప్రవీణ్,పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు.

## దిత్వా తుపాను ప్రభావం దృష్ట్యా గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరపున కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షిస్తున్నాం - గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్

గాయత్రి వార్తలు

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి, వారికి సహాయక చర్యలు అందించటానికి గుంటూరు జిల్లా మరియు జిల్లాలోని ప్రతి పోలీస్ సబ్ డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ కొరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని నియమించాం.

**పోలీస్ సబ్‌డివిజన్‌ల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్లు:**

ఈస్ట్ సబ్‌డివిజన్ 0863-2223353 వెస్ట్ సబ్‌డివిజన్ 0863-2241152 / 0863-2259301 నార్త్ సబ్‌డివిజన్ - 08645-237099 సౌత్ సబ్‌డివిజన్ 0863-2320136 తెనాలి సబ్‌డివిజన్ - 08644-225829 తుళ్లూరు సబ్‌డివిజన్ 08645-243265 జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 0863-2230100 తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రమాదకర వంతెనలు, బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశాం.- ప్రధాన రహదారులు, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అత్యవసర స్పందన బృందాలను నియమించాం.- ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప గృహాల నుండి బయటకు రాకుండా పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**తుఫాన్ పరిస్థితుల్లో సమగ్ర సమన్వయ చర్యలు:**

గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరపున తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు, ముంపు



ముప్పు ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ అన్ని స్థాయిల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం జిల్లా స్థాయిలో, అలాగే ప్రతి పోలీస్ సబ్‌డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి కంట్రోల్ రూమ్‌కు సీఐ మరియు ఎస్సైలను నోడల్ అధికారులుగా నియమించి, వారి పర్యవేక్షణలో ఎస్సైలు, సిబ్బంది నిరంతర విధుల్లో ఉంటారు.

**ప్రజలకు సూచన:**

తుపాను సమయంలో అత్యవసరమైతే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావద్దు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత కంట్రోల్ రూమ్ నంబర్లకు సంప్రదించండి.మీ భద్రత కోసం గుంటూరు జిల్లా పోలీస్ శాఖ 24 గంటలు విధి నిర్వహణలో ఉంటుంది.



నరసరావుపేట సబ్ డివిజన్ ఆఫీసు నందు డీఎస్పీ ఎం హనుమంతరావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలవారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ.

## త్రిష, నయన్ ఇక్కడ ఫైట్ షురూ..?




కోలీవుడ్ స్టార్ హీరోయిన్స్ త్రిష, నయనతార ఇద్దరు కూడా అక్కడ ఇప్పటికీ మంచి ఫాం కొనసాగిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ హీరోయిన్స్ త్రిష, నయనతార ఇద్దరు కూడా అక్కడ ఇప్పటికీ మంచి ఫాం కొనసాగిస్తున్నారు. నయనతార అయితే లేడీ సూపర్ స్టార్ గా అదరగొట్టేస్తుంది. ఐతే మధ్యలో త్రిష కూడా నయన్ కి పోటీగా వస్తుంది. ఈమధ్య త్రిష తమిళ్ లో వరుస స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తుంది. త్రిష, నయనతార కోలీవుడ్ ఫైట్ కొనసాగుతుంది. ఐతే ఈ ఫైట్ కేవలం తమిళ్ లో మాత్రమే కాదు తెలుగు సినిమాలకు వచ్చింది. విశ్వంభర సినిమాలో త్రిష.. మెగా 156 సినిమాగా వస్తున్న విశ్వంభర సినిమాలో చిరంజీవికి జతగా నటిస్తుంది త్రిష. దాదాపు 13, 14 ఏళ్ల తర్వాత త్రిష తెలుగు సినిమా చేస్తుంది. విశ్వంభర ఆమెకు తెలుగులో మళ్లీ ఫాం కొనసాగించేలా చేస్తుందని నమ్ముతుంది. ఐతే త్రిష వచ్చిందో లేదో మెగా 157 సినిమాకు నయనతార మళ్లీ టాలీవుడ్ రీ ఎంట్రీ ఇస్తుంది. అంతకుముందు తమిళ్ తో పాటు తెలుగులో కూడా వరుస సినిమాలు చేసిన నయనతార ఎందుకో అమ్మడు సడెన్ గా తెలుగు సినిమాలు ఆపేసింది. తే ఇప్పుడు మళ్లీ మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబో సినిమాలో ఆమె నటిస్తుంది. మెగా 157 సినిమాగా వస్తున్న ఈ మూవీ 2026 సంక్రాంతికి వస్తుంది. ఐతే చిరంజీవి వరుస రెండు సినిమాల్లో త్రిష, నయనతార నటిస్తున్నారు. ఈ సినిమాలు వాళ్లిద్దరికి మళ్లీ తెలుగులో ఫాం లోకి తీసుకు వచ్చేలా ఉన్నాయి. ఐతే సినిమాల పరంగా తమిళ్ లో త్రిష, నయనతార పోటీ పడుతున్నారు. ఇద్దరు కూడా ఒక సినిమాకు ఆమె మరో సినిమాకు ఈమె అనేలా పరిస్థితి ఉంది. తమిళ్ లో కాదు తెలుగులో ఇద్దరు మధ్య పోటీ.. త్రిష, నయనతార మధ్య ఈ ఫైట్ ఇంట్రెస్టింగ్ గా మారింది. తమిళ్ లో కాదు తెలుగులో ఇద్దరు మధ్య జరుగుతున్న ఈ పోటీ ఆసక్తికరంగా మారింది. ప్రత్యేకంగా ప్లాన్ చేయకపోయిన సరే త్రిష, నయనతార ఇద్దరు కూడా సడేన్ గా తెలుగు సినిమాలు టార్గెట్ చేసుకున్నారు. తెలుగులో హీరోయిన్స్ కు మంచి డిమాండ్ ఉంటుంది. తప్పకుండా మళ్లీ త్రిష, నయనతార తిరిగి ఫాంలోకి వస్తే మాత్రం వరుస సినిమాల్లో నటించే ఛాన్స్ ఉంటుంది. త్రిష ఐతే ఇప్పటికీ గ్లామరస్ గా అదరగొట్టేస్తుంది. ఆమెతో లవ్ స్టోరీ తీసినా తీయొచ్చు అనేలా ఉంది. నయనతార ఇంకా తన పవర్ ఫుల్ సినిమాలతో అదరగొట్టాలని చూస్తుంది. ఈ ఇద్దరు మళ్లీ తెలుగు సినిమాల్లో నటించడంతో వాళ్ల తెలుగు ఫ్యాన్స్ కి సూపర్ హ్యాపీ అనిపిస్తుంది.

## ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న
# పాయల్..నడుము వయ్యారాలతో!




సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది.ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది.ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారుతున్నాయి.పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది.అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది.ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.

## ఘాటీ ప్రపంచంలో 'దస్సోర దస్సోర' లిరిక్స్




ఘాటీల జీవితంలో ఎదురయ్యే కష్టాలు, వాస్తవాన్ని హైలెట్ చేశాయి. రాక్ స్టైల్ మ్యూజిక్‌తో పాటను బలంగా నిలిపారు. టాలీవుడ్ క్వీన్ అనుష్క శెట్టిని బిగ్ స్క్రీన్ పై చూసి చాలా కాలమైంది. ఇక మరోసారి తన ప్రత్యేకమైన స్క్రిప్ట్ సెలెక్షన్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఘాటీ అనే యాక్షన్ డ్రామాలో ఆమె కీలక పాత్రలో నటిస్తోంది. ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రానికి క్రిష్ జగర్లమూడి దర్శకత్వం వహిస్తుండగా, యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి భారీ బడ్జెట్ పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్, ఫస్ట్ సాంగ్ సూపర్ రెస్పాన్స్ పొందాయి. సినిమా మీద అంచనాలు ఒక్కసారిగా పెంచేశాయి. తాజాగా దస్సోర దస్సోర అనే పవర్ ప్యాక్డ్ రాక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ తో సినిమా చుట్టూ హైప్ మరింత పెరిగింది. ఈ పాటను సంగీత దర్శకుడు సాగర్ నాగవల్లి కంపోజ్ చేయగా, లిరిక్స్ ను ఈఎస్ మూర్తి రాశారు. లిరిక్స్ ఘాటీల జీవితంలో ఎదురయ్యే కష్టాలు, వాస్తవాన్ని హైలెట్ చేశాయి. రాక్ స్టైల్ మ్యూజిక్‌తో పాటను బలంగా నిలిపారు. గీతా మాధురి, సాకేత్ కోమందూరి, శ్రుతి రంజని తమ ఎనర్జిటిక్ వాయిస్ తో ఈ సాంగ్ ను మరింత పవర్‌ఫుల్ చేశారు. అదే సమయంలో పాటలో చూపించిన యాక్షన్ సీన్స్, బీటీఎస్ క్లిప్స్ సినిమాకు ఉన్న ఇంటెన్సిటీని స్పష్టంగా చూపించాయి. క్రిష్ జగర్లమూడి తన విజన్ తో, ప్యాషన్ తో తెరకెక్కిస్తున్న ఈ మూవీ, టెక్నికల్ విలువల పరంగా కూడా వేరే లెవెల్ లో కనిపిస్తోంది. ప్రతి ఫ్రేమ్ లో డీటైలింగ్ అద్భుతంగా ఉందని ఇప్పటికే టాక్. అనుష్క శెట్టి స్క్రీన్ ప్రెజెన్స్ మరీ ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆమె బాడీ లాంగ్వేజ్, ఇంటెన్సిటీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. విక్రమ్ ప్రభు మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తుండగా, హీరోయిన్ గా అనుష్క చేసే సీన్స్ సినిమాకు మేజర్ హైలైట్ అవుతాయని తెలుస్తోంది. ఘాటీ పాన్ ఇండియా స్థాయిలో, మల్టిపుల్ లాంగ్వేజెస్ లో సెప్టెంబర్ 5న విడుదల అవుతోంది. యాక్షన్ తో పాటు భావోద్వేగాలు కలిపి రూపొందించిన ఈ సినిమా ప్రేక్షకులను బలంగా కట్టిపడేస్తుందనే నమ్మకం క్రిష్ టీమ్ లో ఉంది. ఇప్పుడు రిలీజ్ చేసిన దస్సోర దస్సోర పాటతో ఆ అంచనాలు మరింత రెట్టింపు అయ్యాయి. ఇక సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అంచనాలను అందుకుంటుందో చూడాలి.

# కింగ్ సెంచరీ కొట్టేది యాక్షన్ డ్రామాతోనా!



కింగ్ నాగార్జున 100వ చిత్రం తమిళ దర్శకుడు రా.కార్తీక్ తో లాక్ అయిన సంగతి తెలిసిందే. కార్తీక్ తెరెక్కిం చింది ఒక్క సినిమాతో అయినా? కంటెంట్ పై నమ్మకంతో అవకాశం కల్పించారు. దీంతో కింగ్ లాక్ చేసిన స్టోరీ ఏమై ఉంటుంది? అన్న దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఎన్నో యాక్షన్ చిత్రాలతో పాటు, ఫ్యామిలీ ఎంటర్ టైనర్లతోనూ కింగ్ ప్రేక్షకుల్ని అలరించారు. వైవిధ్యమైన కథల్లోనూ నాగార్జున మెప్పిం చారు. దీంతో వందవ సినిమా స్టోరీ లైన్ నాగ్ రివీల్ చేసారు.ఇది పూర్తిగా యాక్షన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఉంటుందని ప్రకటించారు. కథపై ఆరేడు నెలలుగా వర్క్ జరుగుతుందన్నారు. ఏడాది క్రితమే కార్తీక్ కథ చెప్పాడని ఇప్పుడా కథ పూర్తి స్థాయిలో సిద్దమైందన్నారు. సినిమా గ్రాండ్ గా ఉంటుందన్నారు. ఇప్పటికే నాగ్ కెరీర్ లో ఎన్నో యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్లలో నటించారు. కెరీర్ ఆరంభం నుంచి నాగార్జునను నటుడిగా నిలబెట్టిన చిత్రాలవే. ఫ్యామిలీ ఆడియన్స్ లో చిరస్థాయిగా నిలిచిపోయారంటే? కారణం ఎలాంటి కథ ఎంచుకున్నా? అందులో కుటుంబ నేపథ్యం ఉండేలా చూసుకున్నారు.ప్రయోగాలు వికటించిన సందర్భంలో ఫ్యామిలీ ఎంటర్ టైనర్లతో అలెర్ట్ అవ్వడం నాగార్జునలో మరో స్పెషాల్టీ. ఈ నేపథ్యంలోనే వందవ సినిమాలోనూ తనకు కలిసొచ్చిన అంశాన్నే కథా వస్తువుగా ఎంచుకు న్నారు. ఫ్యామిలీ కథకు యాక్షన్ అంశాన్ని జోడించి అందులో వైవిధ్యను చూపించే ఆస్కారం ఉంది. రా కార్తిక్ తొలి చిత్రం ఓసీడీ కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కింది. కథలో వైవిధ్యత ఉన్నా ప్రేక్షకులకు ఆ చిత్రం అంతగా కనెక్ట్ అవ్వలేదు. ఈ నేపథ్యంలో నాగ్ కోసం సిద్ధం చేసిన యాక్షన్ ఫ్యామిలీ స్టోరీ ప్లాట్ లో కొత్త దనానికి ఎంత వరకూ ఛాన్స్ తీసుకుంటున్నారో చూడాలి.ఈ చిత్రానికి %-%100 నాటౌట్%-% అనే టైటిల్ పరిశీలనలో ఉంది. యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్లతో ఫెయి ల్యూర్ కంటే సక్సెస్ లే ఎక్కువగా ఉండటంతో ఈ టైటిల్ పరిశీలనలో ఉందన్నది మార్కెట్ లో గట్టిగా వినిపిస్తోన్న మాట. ఇదే నిజమైతే కథను నాగ్ ఎంతగా విశ్వశిస్తున్నారు? అన్నది అద్దం పట్టినట్లే. హీరోగా నాగార్జున సోలో చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చి ఏడాదిన్నర అయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కింగ్ హీరో ఎంట్రీ కోసం అక్కినేని అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే 100వ చిత్రం పట్టాలెక్కనుంది.

## బికినీలో చెలరేగిన షాలిని పాండే



తాజాగా ఈ సిరీస్ లో నియాన్ గ్రీన్ (చిలుకాకు పచ్చ) బికినీలో ప్రత్యక్షమైంది. సిసిలియన్ బీచ్ లలో షాలిని ఇలా బికినీలో సేద తీరుతోంది. సరైన హిట్లు పడలేదు కానీ, అర్జున్ రెడ్డి భామ షాలినీ పాండే రేంజ్ ఈ పాటికి వేరే లెవల్లో ఉండేది. బాలీవుడ్ లో వరుసగా అవకాశాలొస్తున్నా అవేవీ విజయాలుగా మారడం లేదు. ఇంతకుముందు హిందీ అరంగేట్ర చిత్రం జయేష్‌భాయ్ జోర్దార్ (2022) బాక్సాఫీస్ వద్ద బిగ్ ఫెయిల్యూర్. అగ్ర హీరో సరసన ఈ ఒక్కటీ హిట్టు పడినా తన స్థాయిని పెంచుకునేందుకు అవకాశం ఉండేది. మహారాజ్ చిత్రంలో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ సరసన పాండే కనిపించింది. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద అంతంత మాత్రమే. దీంతో షాలిని ఎంత బాగా నటించినా గుర్తింపు అయితే లేదు. ఇడ్లీ కడై అనే తమిళ సినిమా, రాహు కేతు అనే హిందీ సినిమా చేస్తోంది షాలిని. ఇవి రెండు పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. వీటిపై షాలిని చాలా హోప్స్ పెట్టుకుంది. ఈలోగానే సోషల్ మీడియాల్లో ఈ భామ తన అభిమానులకు నిరంతరం టచ్ లో ఉంటోంది. షాలిని ఇటీవల హద్దులు చెరిపేసి బికినీల్లో చెలరేగిపోతోంది. తాజాగా ఈ సిరీస్ లో నియాన్ గ్రీన్ (చిలుకాకు పచ్చ) బికినీలో ప్రత్యక్షమైంది. సిసిలియన్ బీచ్ లలో షాలిని ఇలా బికినీలో సేద తీరుతోంది.అంటూ పచ్చ రంగు లవ్ ఈమోజీని షాలిని షేర్ చేసింది. దీంతో ఈ బ్యూటీ బీచ్ పార్టీలో మునిగి తేల్తోందని అర్థమవుతోంది. షాలినితో పాటు తన స్నేహితురాలైన మేకప్ ఉమెన్ కూడా ఉన్నారు. బీచ్ పార్టీ ముగియగానే తిరిగి షూటింగుల్లో జాయిన్ అవ్వాల్సి ఉంటుంది. షాలిని తాజా ఫోటోషూట్ వైరల్ గా దూసుకెళుతుంటే, పచ్చ బికినీ లో షాలిని ఎంతో స్పెషల్ గా ఉందంటూ అభిమానులు కాంప్లిమెంట్లు ఇస్తున్నారు.